IJCRT.ORG ISSN : 2320-2882

INTERNATIONAL JOURNAL OF CREATIVE RESEARCH THOUGHTS (IJCRT)
An International Open Access, Peer-reviewed, Refereed Journal

# శీర్షిక : తెలంగాణ లోని నారాయణపేట జిల్లా జానపదకళారూపాలు

**1BANTU NARSIMULU, 2RAVENDHAR**
**1LECTURER TELUGU, 2LECTURER TELUGU**
**1GOVT DEGREE COLLEGE KODANGAL,**
**2GOVT DEGREE COLLEGE KODANGAL**

**పరిచయం** :తెలుగు వారికి అపూర్వమైన జానపద కళా వారసత్వము ఉన్నది. జానపద కళా సాహిత్యము ద్వారా జాతి సంస్కృతి తెలుస్తుంది. ఒక జాతి నిర్మాణానికి అవసరమైన ఆకారాలు జానపద కళలు అందిస్తాయి అనడంలో అతిశయోక్తి లేదు. ఇలాంటి సంస్కృతీ వారసత్వాన్ని కాపాడుకోవడం మన బాధ్యత. జానపద ప్రదర్శన కళలకు తెలుగు భూమి పండిన పంట పొలం వంటిది. ఎన్నో రకాల జానపద ప్రదర్శన కళలు తెలుగు నేలను సుసంపన్నం చేశాయి.
శతాబ్దాలుగాప్రజలకువినోదాన్నివిజ్ఞానాన్నిఅందించినవిజానపదప్రదర్శనకళలే.డా:బిరుదరాజురామరాజుజానపదసాహిత్యంపైమొదటగాపరిశోధనచేసిజానపదకళప్రదర్శనలాగురించిగేయాలగురించివివరించారు.12వశతబ్దంకవులరచనల్లోజానపదకళారుపాలగురించితెలపడంజరిగింది

### 1. ఒగ్గు కథ

తెలంగాణ జానపద కళారూపం. ఒగ్గు అంటే శివుని చేతిలోని ఢమరుకం అని అర్థం. ఈ పదం కేవలం తెలంగాణ ప్రాంతంలోనే వినిపిస్తుంది. ఇది అచ్చమైన దేశీపదం. ఒగ్గు అనే పదానికి 'జెగ్గు', 'జగ్గు' అని నామాంతరాలున్నాయి. శివుని చేతిలోని ప్రత్యేక వాయిద్యం ఢమరుకం. మన ప్రాచీన లాక్షణికులు, వైయాకరణులు ఢమరుకం నుంచి మహేశ్వర సూత్రాలు (అక్షరాలు) ఉద్భవించాయని చెప్పారు. అలా మొత్తం అక్షరాల పుట్టుకకి కారణమైన ఢమరుకాన్ని ఒక కళారూపానికి పేరుగా పెట్టి దానికి పూజార్హతని కల్పించిన కళారూపం ఒగ్గు కథాగానం మాత్రమే.
రాగ బావ యుక్తంగా ఒక కథను అల్లడం, చెప్పడం కథాగానం అని వ్యవహరించ వచ్చు. ఈ కథాగాన కళా ప్రదర్శనంలో ఒకరు ప్రధాన కథకులు, అయితే ఇద్దరూ ముగ్గురూ లేక అంతకు ఎక్కువ మంది సహా కళాకారులుంటారు ఒగ్గు కథలో. ఒగ్గు కథలను చెప్పే కళాకారులను ఒగ్గు గొల్లలు అంటారు.
ప్రేక్షకుడికి విరామం లేకుండా కట్టి పడేసే కళ ఒగ్గు కథ. బోనం ఎత్తుకొని, వేప మండలు పట్టుకుని ఊగుతూ, తూలుతూ ఎల్లమ్మ కథ చెప్తుంటే జనం ఊగిపోతారు. బోనం నెత్తిమీద పెట్టుకొని, ఎంతో సేపు దాన్ని కదలనివ్వ కుండా కింద వేసిన నాణాల్ని నొసటితో అందుకునే దృశ్యం అద్భుతం. జానపద కళారూపాల్లో 'ఒగ్గు కథ'ప్రముఖమైంది. ఇది కేవలం కథ మాత్రమే

కాదు. గానం, నృత్యం, నాటక మిశ్రమం - గొల్ల, కురుమలు తమ కుల పురుషుడు బీరప్ప కథ చెప్పేందుకు ఎంచుకున్న రూపమే ఒగ్గు కథ. ఈ కథా ప్రక్రియకు, చదువు అవసరం లేదు. డోలు, తాళం, కంజీర వాయిద్యాలతో, తెలంగాణ భాషలో గంటల కొద్దీ ఎన్నయినా కథలు చెబుతారు. పాటలు జోడించి కథను పండిస్తారు. పురాణాల మీద పట్టుతో ఆశువుగా కథ అలా చెప్పేస్తారు. నెత్తిన బోనం ఉంచుకుని కథ చెబుతూనే నేలను తలతో ముద్దాడతారు.

□కురబ జాతివారు శివున్ని, బసవన్నని పూజిస్తారు. కురుమలకు ప్రత్యేక పూజారులు, కుల వాయిద్యకారులు ఉన్నారు. తెలంగాణలో ఒగ్గువాళ్లు, బీర్లోళ్లు, రాయలసీమలో గొరవయ్యలు అని వీరిని పిలుస్తారు. వైవిధ్యం కలిగిన ఒగ్గుకథ గాన, కళారూపం ఒక్క తెలంగాణాలోనే కనిపించడం విశేషం. కురుమ కుల పురోహిత వర్గానికి చెందినవారు ఒగ్గుకథని చెప్పే వృత్తిని స్వీకరించారు. బీరన్నలకు ప్రత్యేకమైన వాయిద్యం ఒగ్గు (ఢమరుకం) ఉపయోగించి చెప్పే వృత్తి పురాణం గురించి తెల్సుకోవడం అంటే కురుమ జాతి చరిత్ర, సంస్కృతుల్ గురించి తెలుసుకోవట మన్నమాట. ఒగ్గు దీక్ష ఒకటి ఈ కురుమల్లో కనిపిస్తోంది. ఒగ్గు కథలో తర్ఫీదు పొందాలంటే కులపెద్దల అనుమతితో శైవక్షేత్రాలలో ఏదో ఒక క్షేత్రానికి వెళ్తారు. ఆలయ లోగిళ్లలో పట్టాలువేసి విభూతి ధరించి, నామాలను జపించుకొంటూ మల్లన్న దేవుడినే ధ్యానిస్తారు. ఈ పూజ అయిపోగానే ఒగ్గువంతులు మంత్రం బోధించి ఆశీర్వదిస్తారు. ఎల్లమ్మ ప్రసాదించిన ఏడు గవ్వల హారం మెడలో వేసుకుని మల్లన్నకు ఒదుగుతూ ఒగ్గులవుతారు. ఈ ఒగ్గు దీక్ష తర్వాతే వారు బీరన్న, మల్లన్న కథలు చెప్పేందుకి అర్హత సంపాదించు కొన్నట్లు అవుతుంది. కురుమలు బీరోళ్ల దీక్ష తీసుకున్న వాళ్లు బీరోళ్లు. ఈ సంప్రదాయం పూర్వం నుంచే వస్తోంది. కురుమల్లో పౌరోహిత్యం చేసేది ఈ ఒగ్గులే. కొంత మంది ఒగ్గులు దేవుని పెట్టెలో మల్లన్న దేవుని విగ్రహాలు పెట్టు కొని కావడి కట్టుకొని ఊరూరా తిరుగుతారు. వీరు నెత్తి విరబోసుకోని, నుదిటిని పసుపు రాసుకొని, కళ్లకి కాటుక రాసుకొని ఎర్రని పొట్టి చేతుల చొక్కా, మువ్వల లాగు ధరించి కాళ్లకి గజ్జెలు కట్టుకొని నృత్యం చేస్తూ శైవగీతాలు పాడతారు.

## 2. తోలుబొమ్మలాట

ఒక జానపద కళారూపం. తాను స్వయంగా అనుకరించలేని జానపదుడు కావ్యాల్లోనూ, పురాణాల్లోను వర్ణింపబడిన పాత్రల ఆహార్య విశేషాలను స్వయంగా సృష్టించుకున్నాడు. తన భాషతో ఆ మూగ చిత్రాలకు ప్రాణం పోశాడు. రకరకాల విన్యాసాలను వాటి చేత చేయించాడు. తాను స్వయంగా వెనుకనుండి ఈ పాత్రలను కదిలించాడు. కదులుతున్న ఆ జీవంలేని బొమ్మలతో జీవనిబద్ధమైన ఒక దృశ్యాన్ని ప్రదర్శించడంలోనే జానపదుడి కళాత్మకత దాగి ఉంది.

ఒక సామూహిక సంగీత, నాట్య ప్రదర్శన కళారూపమైన తోలుబొమ్మలాట చారిత్రక పరిణామాలు గమనిస్తే ఒకప్పుడు విలక్షణమైన ఉన్నతిని అనుభవించిన ఈ కళ మొత్తం భారతీయ జానపద కళారూపాల్లోనే విశిష్ట స్థానాన్ని పొంది ఉంటుందని చెప్పవచ్చు. నృత్య దశలో నుండి మానవుడు నాటక దశలోనికి ఎదిగే పరిణామ క్రమంలో తోలుబొమ్మలాట ప్రముఖ పాత్ర వహించింది. జానపదుని మొదటి రంగస్థల ప్రదర్శన కళగా ఈ కళారూపాన్ని గుర్తించవచ్చు.

తోలుబొమ్మల పుట్టుక మీద అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. పూర్వం రాజాస్థానాల లోని పండితులు తమ ప్రభువులను సంతోష పెట్టడానికి బొమ్మలను తయారు చేసి

మానవులుగా నటింపచేస్తే సృజనాత్మకంగా ఉంటుందని భావించి తోలుబొమ్మలను తయారుచేసి, తెల్లటి పంచెను తెరగా అమర్చి, దానిపైన దీపం కాంతిలో బొమ్మల నీడలను పడేటట్లు చేసి బొమ్మలాటను ప్రదర్శించేవారు. ఈ విధంగా తోలుబొమ్మలాట పుట్టిందని, ఈ ఆట పండితుల చేత మెరుగులు దిద్దుకున్నదని, చెప్పడానికి అమరకోశం లోని శ్లోకాలను నిదర్శనంగా పేర్కొనవచ్చు.
తోలుబొమ్మలపై వాలిసుగ్రీవులు, రావణుడు, సీతారామలక్ష్మణులు, రాజులు, భటులు, మహాభారత వీరులు, మున్నగు వేషాలన్నియు వివిధ రంగులతో తీర్తురు. ప్రేక్షకులు బొమ్మల చూడగనే ఇది యీ వ్యక్తిని నిరూపించు బొమ్మ అని పోల్చుకొను సాంప్రాదాయ మేర్పడినది. ఈ బొమ్మలలోని వేషాలు పూర్వపు రాజులు రౌతులు మున్నగువారి వేషములను ఊహించుటకు తోడ్పడ వచ్చును. ఈ బొమ్మలాటలో మధ్య మధ్య హాస్యప్రదర్శనము చేయుదురు.

## 3. యక్షగానం

కన్నడనృత్య, నాటక, సంగీత, వేష, భాష, అలంకారాల కలబోత[1]. ఇది ఒక శాస్త్రీయ శైలి. ఇది కర్ణాటక రాష్ట్రంలోని అతి ప్రాముఖ్యమైన శాస్త్రీయ కళ [2]. కరావళి జిల్లాలైన ఉత్తర కన్నడ, దక్షిణ కన్నడ, ఉడుపి జిల్లాలలోనూ శివమొగ్గ, కేరళ లోని కాసరగోడు జిల్లాలు యక్షగానానికి పట్టుగొమ్మలుగా చెప్పవచ్చు[3]. యక్షగాన ప్రదర్శన సాయంత్రం వేళలలో మొదలవుతుంది. ఊరికి తెలియజెప్పడానికి ఆటకు మొదలు దాదాపు రెండు గంటలపాటు డప్పు కొడతారు. నటులందరూ మెరిసే దుస్తులు, రంగులు పూసిన ముఖములు, తలపై సవరం ధరించి ఉంటారు. ఈ ప్రదర్శనలు ఎక్కువగా పురాణగాధలను వివరిస్తుంటాయి. కథకుడు కథ చెబుతుండగా, వెనుక సంగీతం వినబడుతుంటుంది. వర్ణనలకు అనుగుణంగా నటీ-నటులు నృత్య ప్రదర్శనలు చేస్తుంటారు. నటులకు సంభాషణ అతి స్వల్పంగా ఉంటుంది. ఇలా దాదాపు మరుసటి రోజు సూర్యోదయం వరకూ యక్షగానం సాగుతుంది. ఎన్నో యేళ్ళుగా కేలికె, ఆట, బయలాట, దశావతార మొదలగు వివిధ పేర్లతో ప్రదర్శించబడే ఈ కళకు 200 యేళ్ళ క్రితం యక్షగానమనే శాస్త్రీయ నామం ఇవ్వబడింది. భక్తి ఉద్యమం జరిగే సమయంలో ఉన్న శాస్త్రీయ సంగీతం ఇంకా నాటక కళ యక్షగానంగా పరిణితి చెందాయన్నది ఒక నమ్మిక[4]. గత కొద్ది కాలంగా బెంగుళూరులో యక్షగానం బాగా ప్రజాదరణ పొందింది. ముఖ్యంగా వానాకాలంలో-ఇదే సమయంలో కోస్తా ప్రాంతాల్లో ప్రదర్శనలు జరుగుతాయి. యక్షగానం వ్యుత్పత్తి ప్రకారం ఒక యక్షుడి పాట(గానం). ఇక్కడ యక్షుడంటే ప్రాచీన భారతదేశంలో నివసించే అడివిజాతి మనిషి అని అర్ధం వస్తుంది. యక్షగానంలో నేపథ్యంలో హిమ్మెళ(హిందె+మేళ) నేపథ్య సంగీత సమూహం ఇంకా ముమ్మెళ(ముందె+మేళ) నృత్య, సంభాషణ గుంపు ఉంటాయి. ఈ రెండు గుంపుల సమన్వయమే యక్షగానం.
హిమ్మెళలో ఒక భాగవత గాయకుడు(ఇతనే దర్శకుడు-ఇతనినే మొదలనే వేష(మొదటి వేషగాడు) అంటారు), మద్దెల వారు, హార్మోనియం (ముందులో హార్మోనియం స్థానంలో పుంగి అనే వాయిద్యాన్ని వాడేవారు) వాయించే వ్యక్తి, ఇంకా చండె (పెద్ద ధ్వని చేసే డప్పులు) వాయించేవారు ఉంటారు. సంగీతం మట్టు, యక్షగాన తాళాలతో రంగరించిన కర్ణాటక సాంప్రదాయ రాగాలపై ఆధారపడి ఉంటుంది.

### 4. గొల్ల సుద్దులు

పెద్ద పెద్ద వస్త్రాలపై చిత్రించి బొమ్మల సహాయంతో కథలు చెపుతారు. వీరి మాదిరే తెలంగాణాలో పాండవులనే తెగవారు భారత కథల్ని చీరలపై చిత్రించి పెద్దపెద్ద బొమ్మల సహాయంతో ప్రజానీకానికి పాడి వినిపిస్తారని డా: బిరుదురాజు.రామరాజు జానపద గేయ సాహిత్యంలో తెలియజేసారు.

పై పద్యంలో వివరించిన మాదిరి కొమ్ముల్నీ వీరణాలనూ వాయిస్తారు. వీరణం పెద్ద డోలు వంటిది. కొందరు శంఖాలను కూడా పూరిస్తారు. గొల్లలలో అనేక తెగల వారు వున్నప్పటికీ అధిక సంఖ్యలో వున్న వారు ఎఱ్ఱ గొల్లలే. వీరి ప్రధానమైన వృత్తి ఆవుల మందలనూ, గొఱ్ఱెల మందలనూ పెంచుతారు. యాదవులకు ప్రధాన దేవత యైన గంగమ్మకు జాతర్లు మొదలైన ఉత్సవాలు చేస్తూ వుంటారు. అలాంటి ఉత్సవాలు దొనకొండ, అలవలపాడు, మొదలైన చోట్ల జరుగుతున్నాయి. దర్దన్న పండితుడు ఈ గంగ పూజలను వీరుల పూజలుగా పేర్కొన్నాడు.

గొల్లలు సాధారణంగా అందరూ వైష్ణవులే అయినప్పటికీ, వీరిలో కొందరు శైవులు కూడా ఉన్నారు. సంఘంలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యజాతుల తరువాత గొల్లలే అధికులని చెపుతారు. కులాల పట్టింపులు అధికంగా ఉండే గత కాలంలో రెడ్లు, వెలమవారు, గొల్లల సరసన కూర్చుని తినడానికి వెనుకాడేవారు కారు. యాదవులకు అంతటి స్థానముందని గుర్తించారు.

గొల్లలలో చాలా ఉపకులాలున్నాయి. వారిలో అధిక శాతం ఎఱ్ఱ గొల్లలు. గొల్ల సుద్దులు చెప్పేవారు ఎఱ్ఱ గొల్లలే. గొల్లల వృత్తి మేకలను పెంచటం, గొల్ల సుద్దులను భిక్షాటనగా ఉపయోగిస్తారు కూడా. వీరు కూడా గొల్ల సుద్దుల్లో హరి హరి నారాయణా ఆ... అంటూ పల్లవిని కొంత మంది వాడుకోవటం కూడా కద్దు. ఉదాహరణకు గొల్లల గోత్రాలు గొఱ్ఱెల కెరుక గొఱ్ఱెల గోత్రాలు గొల్లక కెరుక వీరి వారి గోత్రాలు తోడేళ్ళ కెరుకో హరి, హరి.

సంఘంలో వున్న చెడును తొలగించ టానికి సుద్దులు చెపుతారు. ఈ సుద్దులకు ప్రత్యేకమైన ఛందస్సు వుండదనీ, దానికి కూన పదమనీ, జానపద ఛందస్సుతో పదం చాల ప్రసిద్ధమైనదనీ తాళ్ళపాక అన్నమయ్య, క్షేత్రయ్య, సేనయ మంత్రి మొదలైన వారు ఈ పదరచనలో ప్రసిద్ధులనీ, ఈ పదాలలో కూడా అనేక రకాలున్నాయనీ, అందులో ఒకటి కూన పదమనీ, కూనపదమంటే చిన్న పదమనీ శ్రీ రాంభట్ల కృష్ణమూర్తి గారు నాట్య కళ, జానపద సంచికలో వివరించారు.

### 5. బుర్రకథ

ఒక జానపద కళారూపం. ఇందులో పల్లెపదాలు, వంత హాస్యాలు, బిగువైన కథనాలు, పద్యాలు, పాటలు అన్నిటినీ కలుపుకొంటూ సరదా సరదాగా సాగిపోయే కళారూపం. పరిమితమైన ఆహార్యంతో, ఆడుతూ పాడుతూ హాస్యోక్తులు పలుకుతూ జన సామాన్యానికి చేరువగా వెళ్లే కళారూపాలలో హరికథ మొదటిది అయితే బుర్రకథ రెండవది. హరికథలో కొంత సంవినరా భారత వీరకుమారా విజయం మనదేరా అన్న చరణం బుర్రకథల్లో సర్వ సామాన్యం. బుర్రకథ ముగ్గురు ప్రదర్శకులతో నిర్వహించబడుతుంది. - వీరిని కథ, రాజకీయం, హాస్యం అని పిలుస్తారు. మధ్యలో ఉండే కథకుడు పాడేదానికి చెప్పేదానికీ ఇటూ అటూ ఉన్న ఇద్దరూ తందాన తానా అని వంత పాడతారు.

కథ: ఇతనే ప్రధాన కథకుడు. ముఖ్య కథను, వర్ణనలనూ, నీతినీ, వ్యాఖ్యలనూ వచనంగా - అంటే మాటల్లో చెబుతూ, సందర్భం వచ్చినచోట భావపరమైన స్ఫూర్తిని కలిగించేందుకు రసవంతమైన పాటలు,పాడతాడు. కథకుడు ముఖ్య కళాకారుడు.

ఇతనే ముఖ్య కథకుడు. ఇతను హాస్యంగా మాట్లాడడం చాలా అరుదుగా ఉంటుంది. ఒక వేళ ఎప్పుడైనా వేరే కబుర్లతో మిగిలిన ఇద్దరూ పక్కదారి పడుతున్నా.. ముఖ్య కథలోకి తీసుకొస్తూ నిబద్ధతతో కథ చెప్పడం ఇతని బాధ్యత. ఈ పాత్ర పోషించే వ్యక్తికి మాటా, ఆటా, పాటా బాగా తెలిసి ఉండాలి. ఇక కథ సంగతి సరేసరి. అతని (ఆమె) వేషధారణ కూడా రంగుల అంగరఖా, తలపాగా, నడుముగుడ్డ, ముత్యాల గొలుసు, కాలిగజ్జెలతో కనుల పండువుగా ఉంటుంది.

రెండో వ్యక్తి. ఇతను ముఖ్య కథకుడి కుడిభుజం వైపు ఉంటాడు. అంటే - బుర్రకథ చూసేవారు ఎడమ పక్కనుంచి ఒకటి, రెండు, మూడు అని లెక్కపెడితే మొదట లెక్కకు వచ్చేది ఇతనే! ఇతను హాస్యగాడు కాదు. ఇతన్ని రాజకీయం అంటారు. అంటే - ముఖ్య కథకుడు ఎక్కువగా పాటలతో కథను చెబుతుంటే - మధ్యలో వచనం వచ్చినప్పుడల్లా సీరియస్ చర్చల్ని ఇతను కథకుడితో చేస్తుంటాడు. లేదా అతను వచనంతో కథ చెబుతుంటే - ఆహ్ ఓహో అంటూ వంత పాడుతుంటాడు. రంగుల దుస్తులతో, విభూతి రేఖలతో, చేత డప్పులతో వీరు కథకునికి పాటలోనూ, చిందులోనూ తోడుంటాడు. కథలో పట్టు నిలబెడుతుంటారు. ఏమైందని ప్రశ్నిస్తూంటాడు. ఉత్సాహాన్ని, ఊపును పంచుతుంటాడు. ప్రేక్షకుల ఆసక్తిని పెంచుతుంటాడు. మూడో వ్యక్తి హాస్యం చేసినప్పుడు అతనితో ఇతను చర్చిస్తాడు. ఆ సమయంలో కథకుడు వెనక్కి వెళ్తాడు. రాజకీయం, హాస్యం ఇద్దరూ సరదా సంగతులు చర్చించుకున్నాక- మళ్లీ మధ్యలోని కథకుడు ముందుకొచ్చి ముఖ్య కథను కొనసాగిస్తాడు. అయితే కొందరు అపోహపడే విధంగా రాజకీయం అనే ఈ వ్యక్తి - హాస్యగాడితో చర్చిస్తాడే గానీ హాస్యాన్ని పంచడం ఇతని బాధ్యత కాదు. కథ చెప్పేటప్పుడు ముఖ్య కథకుడికి అండగా ఉండి సహకరించడమే ఇతని ముఖ్య బాధ్యత.

మూడవ వ్యక్తి హాస్యం. బుర్ర కథ మొత్తం తీక్ష్ణంగా సాగితే ఇబ్బంది కాబట్టి - అవకాశం ఉన్నప్పుడల్లా ఇతను హాస్యంగా మాట్లాడతాడు. - ప్రస్తుత నిత్య జీవితానికి సరిపడే విధంగా కబుర్లు చెబుతూ - ముఖ్య కథకి అప్పుడప్పుడు అడ్డుకట్ట వేస్తున్నట్టు అనిపిస్తుంది గానీ - అది కేవలం వినోదం కోసమే! హాస్యగాడు తన హాస్యంతో ముఖ్య కథ తాలూకు విలువని తగ్గించకూడదు. ఎక్కడైనా అలా తగ్గితే కథకుడు జోక్యం చేసుకుని - కథ తాలూకు గాంభీర్యాన్ని కోల్పోకుండా చూస్తాడు. తిరిగి కథలోకి జనాన్ని తీసుకు వెళతాడు.

**ముగింపు:** జానపద సాహిత్యం మానవుని మూలాలను దర్శింపజేస్తుంది. మానవునికి తమ పూర్వీకుల జ్ఞానసంపతీ పరిచయం చేస్తుంది అనాదికాలం నుంచి ఆధునిక కాలం వరకు గల మానవ పరిణామక్రమంలో జానపదులు జ్ఞానపదులుగా ఎదిగిన తీరును మనం గమనించవచ్చు. మనిషిని మళ్ళీ ప్రకృతిలోకి వెళ్ళమన్నాడు సోక్రటీసు జానపద విజ్ఞానావేత్తలు మనిషిని తమ మూలల్లోకి వెళ్ళమంటారు అందుకు ఒక్కటే మార్గమున్నది. అది జానపద సాహిత్యంఅధ్యయనంమాత్రమే. ఇందులోప్రాజెక్టుపరంగాపేర్కొన్నటువంటిదృశ్యకళారుపాలలోకొన్నింటినిమాత్రమేపరిచయంచేయడంజరి గిందిఈకాలరుపాలుఅనేవిరానురానుఆధారణకోల్పోయిమరుగునపడిపోతున్నాయి. వీటినిఅదారించటంఅభిమానించటంవంటివిచేయడంమరియునేటితరానికిఅందివ్వటానికిజాన




**సెమినార్ =విద్యార్థి ఆంజనేయులు BA 3 rd year**

**అంశం; పాట**

పాట : పరిచయం – లక్షణాలు – రచన పద్ధతులు

పరిచయం (Introduction)

తెలుగు సాహిత్యంలో పాట అనేది ప్రజల భావజాలాన్ని, జీవన అనుభవాలను, ఆనందం–వేదనలను సులభంగా వ్యక్తపరచే సాహిత్య రూపం.ఇది శ్రావ్యమైన భాష, సంగీతాత్మకత, భావావేశం కలిగిన కవితా రూపం"పాట ప్రజల గుండెల్లో పుడుతుంది – గుండెల్లోనే నిలుస్తుంది."

పాట అర్థం – నిర్వచనం

పాట అంటే:సంగీతంతో కలసి పాడదగిన కవితభావాలను లయాత్మకంగా వ్యక్తపరిచే సాహిత్య రూపం

జానపదం నుంచి ఆధునిక సాహిత్యం వరకు విస్తరించిన ప్రక్రియ.

పాటల ఆవిర్భావం

ఆదిమ మానవ సమాజంలో,శ్రమ పాటలు,పండుగ పాటలు,లాలిపాటలు,కాలక్రమేణా,జానపద పాటలు,భక్తి పాటలు,సినిమా పాటలు ఆధునిక భావగీతాలు

పాటల రకాలు

(అ) జానపద పాటలు=లాలిపాటలు,పనిపాటలు,పండుగ పాటలు (బతుకమ్మ, బోనాలు), పెళ్లి పాటలు

(ఆ) భక్తి పాటలు=కీర్తనలు,సంకీర్తనలు,హరికథ పాటలు

(ఇ) ఆధునిక పాటలు=భావగీతాలు

విప్లవ గీతాలు=సామాజిక చైతన్య పాటలు,దేశభక్తి గీతాలు

పాటల లక్షణాలు (Characteristics)=సరళమైన భాష,లయాత్మకత.భావ గాఢత.సంగీతానుకూల నిర్మాణం

పునరుక్తి (Repetition)

ప్రజల జీవితం ప్రతిబింబించడం

పాట రచన పద్ధతులు (Song Writing Techniques)

1. భావ ఎంపిక=ప్రేమ, భక్తి, బాధ, ఆనందం, ఉద్యమం మొదలైన భావం ఎంచుకోవాలి

2. అంశ నిర్ధారణ=పాట చెప్పదలచిన విషయం స్పష్టంగా ఉండాలి

3. ఛందస్సు / లయ,తాళం, లయ పాటకు ప్రాణం,పాడదగిన నిర్మాణం ఉండాలి

4. పదాల ఎంపిక-చిన్న పదాలు,మధురమైన పదాలు,స్థానిక పదాలు (అవసరమైతే)

5. పునరావృతి=పల్లవి – చరణాల నిర్మాణం,శ్రోతకు గుర్తుండేలా

6. సంగీత అనుకూలత=స్వరాలకి సరిపడే పదాలు,గేయాత్మకత

పాటల సామాజిక పాత్ర-ప్రజలను చైతన్యపరచడం సంస్కృతి పరిరక్షణ ఉద్యమాలకు ప్రేరణ

భాషాభివృద్ధి




## సెమినార్ =విద్యార్థి - G ఆంజనేయులు BA 3 rd year

**అంశం; పద్యము**

**పద్యము -పరిచయము**

తెలుగు సాహిత్యంలో పద్యము ఒక ప్రాచీనమైన, శ్రావ్యమైన, సాంప్రదాయిక కవితా రూపం. ఛందస్సు, లయ, యతి, ప్రాసల సమన్వయంతో భావవ్యక్తీకరణ చేయడమే పద్య లక్షణం. సంస్కృత ప్రభావంతో వికసించిన తెలుగు పద్య సాహిత్యం అనాదికాలం నుంచి సాంస్కృతిక వారసత్వంగా నిలిచింది.

పద్యము – అర్థం

ఛందోబద్ధంగా, నియమపూర్వకంగా రచించబడిన కవితా రూపాన్ని పద్యము అంటారు. ఇది పాడదగినది కాకపోయినా, లయతో చదివినప్పుడు సంగీతాత్మక ఆనందాన్ని ఇస్తుంది. భావానికి క్రమశిక్షణ, పదాలకు సౌందర్యాన్ని పద్యము అందిస్తుంది.

పద్యావిర్భావం=తెలుగు పద్య సాహిత్యానికి సంస్కృత ఛందస్సులే ఆధారం. నన్నయ్య, తిక్కన, ఎర్రాప్రగడల త్రయకవులు పద్యానికి పరిపక్వతను చేకూర్చారు. శ్రీనాథుడు, పోతన, అన్నమయ్య, కృష్ణదేవరాయలు వంటి కవులు పద్యాన్ని ప్రజల మధ్యకు తీసుకువచ్చారు. ప్రబంధ యుగంలో పద్యానికి అత్యున్నత స్థానం లభించింది.

పద్య లక్షణాలు

పద్యానికి కొన్ని ముఖ్య లక్షణాలు ఉంటాయి:ఛందస్సు నియమాలు,యతి, ప్రాసల క్రమం,గంభీరమైన భాష,భావగాఢత,అలంకారాల వినియోగం,ఈ లక్షణాల వల్ల పద్యము సాహిత్యానికి శాస్త్రీయతను ఇస్తుంది.

పద్య రకాలు

పద్యాలు ప్రధానంగా ఈ విధంగా విభజించబడతాయి:

1. ఛందోబద్ధ పద్యాలు

ఉదాహరణలు:

ఉత్పలమాల, సీసము, కందము, మత్తేభం, శార్దూల మొదలైనవి.

2. వృత్త పద్యాలు

నిర్దిష్ట గణ నిర్మాణంతో ఉండే పద్యాలు.

3. జాతి పద్యాలు

సీసము, ద్విపద వంటి దేశీయ ఛందస్సులు.

పద్య రచన పద్ధతి

పద్య రచన ఒక సాధనాత్మక ప్రక్రియ. మొదట భావాన్ని నిర్ణయించాలి. ఆ తర్వాత తగిన ఛందస్సును ఎంచుకుని, యతి–ప్రాసలకు అనుగుణంగా పదాలను అమర్చాలి. అలంకారాల వినియోగం పద్యానికి సౌందర్యాన్ని ఇస్తుంది. భావం–ఛందస్సు సమతుల్యత ఉండటం అత్యంత ముఖ్యం.

పద్యము – గద్యము తేడా

పద్యము ఛందోబద్ధంగా ఉంటే, గద్యము స్వేచ్ఛాయుతంగా ఉంటుంది. పద్యము శ్రావ్యమైన శిల్పం కాగా, గద్యము భావవ్యాప్తికి సులభమైన మార్గం. రెండూ సాహిత్యానికి అవసరమైన ప్రక్రియలే.

ఆధునిక కాలంలో పద్య స్థానం

ఆధునిక కాలంలో స్వేచ్ఛా కవితలు వచ్చినా, పద్యానికి గౌరవం తగ్గలేదు. సాహిత్య పోటీలు, అవధానాలు, శతక రచనలు పద్య సంప్రదాయాన్ని ఇంకా కొనసాగిస్తున్నాయి. పద్యము భాషకు క్రమశిక్షణను, కవికి సాహిత్య సాధనను నేర్పుతుంది.

ముగింపు

పద్యము తెలుగు సాహిత్యానికి పునాది వంటిది. భావానికి నియమాన్ని, పదానికి శిల్పాన్ని, భాషకు శాస్త్రీయతను అందించిన మహత్తర ప్రక్రియ పద్యము. కాలం మారినా పద్య మహిమ మారదు. అది తెలుగు భాషా సాహిత్యపు గౌరవచిహ్నంగా ఎప్పటికీ నిలుస్తుంది.









## యాదగిరిగుట్ట క్షేత్రం – విద్యార్థుల సందర్శన అనుభవం

మన తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలలో యాదగిరిగుట్ట ఒకటి. ఇది భక్తి, సంస్కృతి, శిల్పకళల సమ్మేళనంగా నిలిచిన పవిత్ర క్షేత్రం. ఇటీవలి కాలంలో మా కళాశాల విద్యార్థులు అధ్యయన భాగంగా యాదగిరిగుట్ట క్షేత్రాన్ని సందర్శించాము. ఈ పర్యటన మాకు ఆధ్యాత్మిక ఆనందంతో పాటు విజ్ఞానాన్ని కూడా అందించింది.

యాదగిరిగుట్ట నల్లగొండ జిల్లా (ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా) లో గుట్టల మధ్య ఉన్న పవిత్ర క్షేత్రం. ఇక్కడ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారు స్వయంభూగా వెలసినారని భక్తుల విశ్వాసం. ఈ క్షేత్రానికి "యాదాద్రి" అనే పేరు కూడా ఉంది. పురాణ కథనాల ప్రకారం యాదవ మహర్షి తపస్సుకు మెచ్చి స్వామి ఇక్కడ అవతరించాడని చెబుతారు.

మేము ఉదయం వేళ కళాశాల నుంచి బయలుదేరి యాదగిరిగుట్టకు చేరుకున్నాము. కొండపైకి వెళ్లే మార్గంలో ప్రకృతి సౌందర్యం మనసును ఆకట్టుకుంది. స్వామి ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించిన వెంటనే ఆధ్యాత్మిక శాంతి అనుభూతి కలిగింది. ఆలయంలో నిర్వహించే పూజా విధానాలు, వేదమంత్రోచ్చారణలు మాకు విశేషంగా అనిపించాయి.

ఆలయ నిర్మాణ శైలి, శిల్పకళ విశేషాలను గమనించాము. ఇటీవల అభివృద్ధి చెందిన యాదాద్రి ఆలయం ద్రావిడ శైలిలో అద్భుతంగా నిర్మించబడింది. రాతితో చెక్కిన విగ్రహాలు, గోపురాల కళా నైపుణ్యం విద్యార్థులమైన మాకు భారతీయ శిల్ప సంప్రదాయాలపై అవగాహన కలిగించింది.

అలాగే ఆలయ పరిసరాలలో పరిశుభ్రత, భక్తుల సౌకర్యాల ఏర్పాట్లు మాకు మెచ్చుకోదగినవిగా అనిపించాయి. దర్శనానంతరం ప్రసాద స్వీకరణలో పాల్గొని, ఆలయ ప్రాంగణంలో కొంత సమయం గడిపాము. ఈ సందర్శన ద్వారా మాకు ధార్మిక విలువలు, సంస్కృతీ పరంపరల పట్ల గౌరవం పెరిగింది.

ఈ విద్యా పర్యటన కేవలం ఒక దర్శనం మాత్రమే కాదు; అది ఒక అనుభవ పాఠం. పుస్తకాలలో చదివిన విషయాలు ప్రత్యక్షంగా చూసినప్పుడు అవి మరింత స్పష్టంగా అర్థమయ్యాయి. యాదగిరిగుట్ట సందర్శన మా విద్యార్థి జీవితంలో మరపురాని అనుభవంగా నిలిచింది.

ముగింపు

యాదగిరిగుట్ట క్షేత్రం భక్తికి, సంస్కృతికి, శాంతికి ప్రతీక. ఈ పుణ్యక్షేత్ర సందర్శన ద్వారా మాకు ఆధ్యాత్మిక ఉల్లాసం, సాంస్కృతిక అవగాహన, జీవిత విలువలపై లోతైన భావన కలిగింది. ఇలాంటి విద్యా పర్యటనలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయి.